RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 20 పేజీలు: 08 శుక్రవారం 04 జులై 2025



## పెట్టుబడులకు కేంద్రంగా
# తెలంగాణ

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.



## బిహార్‌లో ఒంటరి పోరు

ప్రజా గొంతుక డెస్క్ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ గురువారం విపక్ష ఇండియా కూటమికి ఝలక్ ఇచ్చే కీలక ప్రకటన చేశారు.వచ్చే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు ప్రసక్తే లేదని కుండబద్దలు కొట్టారు.

## బీసీ రిజర్వేషన్లపై ఖర్గే క్లారిటీ ఇవ్వాలి

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై శుక్రవారం హైదరాబాద్‌కు వస్తున్న ఏఐసీసీ అధినేత మల్లికార్జున ఖర్గే క్లారిటీ ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.



## వైద్య రంగంలో విప్లవం




ప్రజా గొంతుక డెస్క్ రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంతి సత్యకుమార్‌తో కలిసి గురువారం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వైద్య ఖర్చులు తగ్గించేందుకు నిపుణులు ప్రయత్నించాలని చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి 13 వేల కోట్లు వ్యయమవుతోందని, టెక్నాలజీని వాడుకుంటే ఈ బడ్జెట్ గణనీయంగా తగ్గించవచ్చన్నారు. డేటా లేక్, డేటా కలెక్షన్ ద్వారా రోగులకు అవసరమైన ఔషధాలను, చికిత్సలను తక్కువ ఖర్చుతో అందించవచ్చని చెప్పారు. ప్రివెంట్ హెల్త్, రియల్ టైమ్ మానిటరింగ్ లాంటి అంశాలు పరిశీలించి ఎఫెక్టివ్ వెర్బల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా మనం నిరంతరం పరిశీలించవచ్చన్నారు. మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా 3 నెలలకోసారి రక్త పరీక్షలు చేసి రోగులకు సమాచారం ఇస్తామన్నారు.

## కేసీఆర్ మాట్లాడితే నేను మాట్లాడతా



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే అన్నిఅంశాలపై చర్చ జరుపుతామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. కేసీఆర్, మేము ఉద్యమంలో పని చేశామని, తెలంగాణను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కోమటిరెడ్డి అన్నారు.తమకు హరీష్ రావు, కేటీఆర్‌లతో సంబంధం లేదని, వారు తమ లెక్కల్లోకి రారని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

## నేనెవరికీ.. భయపడ

ప్రజా గొంతుక డెస్క్ నేనెవ రికీ భయపడేది లేదన్నారు. అంతేకాదు.. నేను ఎవరినీ బ్రతిమాలేది కూడా లేదన్నారు.వరంగల్ రాజకీ యాలు తనకు కొట్టిన పిండి అన్న ఆయన.. ఎవరో వచ్చి.. తనపై ఏదో చెబితే వినేవారికి కొంత విచక్షణ ఉండాలని అనుకోవడం తప్పేలేదన్నారు. అయితే.. తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడిగానే ఫీలవుతానన్నారు.అందుకే పార్టీ ఆగం కాకూడదన్న ఉద్దేశంతోనే తాను కొన్ని వ్యాఖ్యలు చేశానని.. వాటిని తప్పుబట్టిన వారికి వాస్తవాలు చెబుతున్నానన్నారు. కొండా మురళి.. వరంగల్ పార్టీని బాగు చేసేందుకు వచ్చాడన్న వాస్తవా న్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. కొందరు నాయకులు ఆధిపత్యం కోసం ప్రయత్నం చేస్తున్నారని.. వాటినే తాను తప్పుబట్టానన్నారు. పార్టీలో అంతర్గత చర్చలే తప్ప.. రచ్చ ఉండదని తాను అభిప్రాయప డుతున్నానన్నారు. పార్టీ ఎలా చెబితే అలా చేస్తానని చెప్పారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 04 జులై 2025



## విజయపురి టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ముత్తయ్యని సన్మానించిన నందికొండ కాంగ్రెస్ నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:03 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న ముత్తయ్యని నేడు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువ తో సత్కరించిన నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు,ఈ కార్యక్రమంలో యువజన మాజీ అధ్యక్షులు నాగరాజు, రంగారెడ్డి, శంకర్ , జనార్ధన్, హబీబ్ ,ముజీబ్, జావేద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ షేక్ ఖాసిం, మద్దాల భాను తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇళ్ళ మధ్యన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్



ప్రజా గొంతుక హత్నూర: హత్నూర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఇళ్ళ మధ్యలో ట్రాన్స్ ఫార్మర్ నేలపై ఉండడంతో స్థానికులు బయ బ్రాంతులకు గురవుతున్నారు .ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఇండ్లు ఉండడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని దిక్కు తోచని స్థితిలో కాలం గడుపుతున్నారు. అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయినా ,లెక్కచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇళ్ల మధ్య నుంచి ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## అంతర్ జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే దినోత్సవం లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకటరామి రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్అంతర్ జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయం ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులతో పాటుట్రినిటీ స్కూల్ విద్యార్థుల భాగస్వామ్యంతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. కమిషనర్ మాట్లాడుతూప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేయాలని అన్నారు. అందరూ బట్ట సంచులు వాడాలి పర్యావరణాన్ని రక్షించాలి.ప్లాస్టిక్ ను వాడకూడదు ప్రాణాలను తీయకూడదు అని తెలిపారు. భావి భారత పౌరులైన మీరు ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు మీరు చెప్పాలి, మీరు చెప్తే వాళ్ళు వింటారు అని, మీరు ప్రతి ఒక్కరికి చెప్పాలని పిల్లలకి సూచన చేయడం జరిగింది. నిత్యజీవితంలో మానవుడు తనకు తెలియకుండానే సుమారు ఎనిమిది కేజీల ప్లాస్టిక్ను వివిధ రూపాల్లో తినడం జరుగుతుంది . తద్వారా మన శరీరంలో జన్యుపరమైన మార్పులు జరిగి ఊహించని జబ్బులు క్యాన్సర్లు వస్తున్నాయి. మానవుడు సంతోషంగా ఉండాలంటే,ఆరోగ్యమైన జీవితం కొనసాగించాలి అంటే ప్లాస్టిక్ నివారించాలి అన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ టి.రఘుపతి, మున్సిపల్ సిబ్బంది,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,టిఎంసి కవిత , పారిశుద్ధ్య కార్మికులు,ట్రినిటీ స్కూల్ కృష్ణారావు మంజుల మరియు టీచర్స్ పాల్గొన్నారు”ఆనందంగా ఉండాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

## బిఎల్ఓ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 03: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజున కేంద్ర ఎన్నికల కమిటీ ఆదేశాల అనుసారం బిఎల్ఓ సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎన్నికల కమిషన్ నుంచి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు మండలంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల తహసిల్దార్ కమలాద్రి, డిప్యూటీ తహసిల్దార్ షఫియోద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కొండమల్లె పల్లి పోలీస్ స్టేషన్ ను అర్ధ రాత్రి ఆకస్మిత తనిఖీ

### చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్..

### -ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి

### సి.సి.టి.విల ఏర్పాటు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూలై:03నల్లగొండ జిల్లా దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని కొండమల్లె పల్లి పోలీస్ స్టేషన్ ను అర్ధ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్,ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్,లాక్ అప్, యస్.హెచ్.ఓరూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో నేర నియంత్రణలో భాగంగా సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు,అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట కొండమల్లె పల్లి సి.ఐ నవీన్ కుమార్,యస్.ఐ అజ్మీరా రమేష్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం సైనిక గ్రూప్








ప్రజా గొంతుక సూరారంసైనిక గ్రూప్ ఆధ్వర్యంలో సూరారం పోలీస్ స్టేషన్ సీఐ భరత్ కుమార్ చేతుల మీదుగా గురువారం సైనిక గ్రూప్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన జనగామ జిల్లా ఇంచార్జ్ పండు.నవాబుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గంజాయి,మత్తు పదార్థాల పైన బెట్టింగ్ యాప్స్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలని మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో ఉయోగించకూడదని అని బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలని మన భారతదేశంలో ఉన్న ప్రతి స్త్రీకి మనం ఒక అండదండై అయి ఉండాలని స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో దేవతలు అక్కడ సంచరిస్తారని మన భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ఆడబిడ్డ కు మనం ధైర్యంగా ఉండాలని మనమంతా కలిసి భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా నిర్మిద్దామని మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వలని లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 122 కాల్ చేసి సమాచారాన్ని తెలపాలని అలాగే మిలటరీ,డిఫెన్స్ జాబ్స్ కి ,తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుందన్నారు. ఇప్పటిదాకా సైనిక గ్రూపులో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 8,000 మందికి పైగా కోచింగ్ తీసుకోవడం జరుగుతుందనన్నారు. అలాగే ఇప్పటిదాకా 175 మందికి పైగా ఉద్యోగం సాధించారు. పదవ తరగతి అయిపోగానే ఎవరు కూడా చెడు దారుల వెళ్ళకుండా డిఫెన్స్ వైపు వెళ్లాలని మీకు ఆసక్తి ఉంటే ప్రతి ఒక్క విద్యార్థికి కూడా మేం సపోర్ట్ చేస్తామన్నారు. అలాగే 60 రోజులకు ఒకసారి 30 మంది విద్యార్థులకి ఉచితంగా ఫిజికల్ కోచింగ్ అండ్ హాస్టల్ భోజన వసతి కూడా కల్పిస్తాం అని జనగామ జిల్లా ఇన్చార్జ్ పండు తెలియజేశారు. ప్రతి ఒక్క అభ్యర్థి కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎవరు కూడా మీ సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ వ్యవస్థాపకులు లోకేష్, శివకుమార్, ప్రసాద్,సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ అలిగే నర్సింగ్, సైనిక గ్రూప్ టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్, మంత్రులపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్.



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:03నల్లగొండ జిల్లా చండూర్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ప్రేస్ మీట్. పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,కంచర్ల భూపాల్ రెడ్డి,పార్టీ నేతలు పాల్వాయి స్రవంతి, రెగట్టే మల్లికార్జున రెడ్డి, మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, తదితరులు.జగదీష్ రెడ్డి కామెంట్స్ : కాంగ్రెస్ పాలన్లో ఒక్క రూపాయి అభివృద్ధి లేదు. కానీ వందలాది కేసులు పెడుతున్నారు...పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తుంది....అనేక అక్రమ కేసులు పెడుతుంది...చండూర్ మున్సిపల్ చైర్మన్ ఇల్లు చిన్న కారణం తో కూల్చి వేశారు...ఇలా కేసులు పెట్టి భయపెట్టి ఓట్లు వేయించుకుందాం అనుకుంటున్నారు...కొత్త పనులు లేవు. జిల్లా మంత్రులు చేసింది ఏమి లేదు...బియర్ఎస్ పనులకే కొత్తగా బోర్డులు పెట్టుకుంటున్నారు...చేత్త మా టలు తప్ప చేసింది ఏమి లేదు...కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా తెచ్చి వేసిన రోడ్డు లేదు...వ్యవసాయరంగం పూర్తిగా నిర్లక్ష్యం...తెలంగాణ వచ్చే నాటికీ నల్లగొండ అఖరు లో ఉంటే... కెసిఆర్ పాలనలో అగ్రస్థానం లో నిలిచింది...ఎరువులు, విత్తనాలపై రెగ్యులర్ రివ్యూ చేసాం...ఎక్కడ కొరత లేకుండా చేశా.కానీ మళ్ళీ కాంగ్రెస్ పాలన లో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా వస్తున్నాయి...మంత్రులు మాత్రమే మాట్లాడితే మేం ఎందుకు అని ఎమ్మెల్యేలు అనుకుంటున్నారు...ఎమ్మెల్యేలు మాట్లాడకుంటే అవేం సమావేశాలు... కేవలం పోలీస్ శాఖ అక్రమ కేసులతో వేదిస్తూ... ప్రజలను పీడిస్తుంది...కొంత మంది ప్రజా ప్రతినిధులు పోలీసల నుంచి మామూళ్లు తీసుకోవడం దురదుష్ట కరం...కోమటిరెడ్డి బ్రథర్స్ కొత్తగా చేసిందేమీ లేదు. మా పథకాలకే కొత్త బోర్డ్స్ పెట్టుకుంటున్నారు...మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ అందుకు ఒక ఉదాహరణ...నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి 15, 20 అడ్రస్ లేకుండా గాయబ్ అవుతున్నాడు...ఉత్తమ్ కు నీటి పారుదల, సివిల్ సప్లై శాఖ లపై అవగాహన లేదు...కృష్ణా నది తో పాటు గోదావరి జాలలను సైతం ఆంధ్రకు అప్ప జెపుతున్నారు...సీఎం, మంత్రులు కెసిఆర్ నూ తిట్టడంలోనే పోటి పడుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టడం లేదు...కాంగ్రెస్ పాలన లో వ్యవసాయరంగం దివాళా కు వచ్చింది...మళ్ళీ బోర్లు వేయాల్సి వస్తుంది...వానాకాలం రైతు భరోసా ఇవ్వలేదు. ఇంకా 17 వేల కోట్లు ప్రభుత్వం బాకీ పడింది...సన్నవడ్ల బోనస్ బోగస్ అయింది. రుణమాఫీ అంతే అయింది...కొత్త ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. బిఆరెస్ ఇచ్చిన వాటికే నియామకాలు ఇచ్చారు. ఉద్యోగస్తుల ట్రాన్స్ఫర్ లకు డబ్బులు తీసుకుంటున్నారు...నల్లగొండ జిల్లాలో బిఆరెస్ నేతలపై, కార్యకర్తలపై అక్రమకేసులు పెడుతున్నారు...ఇలాంటి కేసులకు భయపడేది లేదు.. ఉద్యమం నుంచి వచ్చాము మేము.. ఇవి కొత్త కాదు మాకు...వీటిని ఎదుర్కొంటాము. భయపడేది లేదు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తాం...ఇందిరమ్మ ఇండ్ల విషయంలో దుర్మార్గం గా వ్యవహరిస్తున్నారు...జిల్లాలో కాంగ్రెస్ దుర్మార్గులకు చెక్ పెట్టాలని ప్రజలకు పిలుపు నిస్తున్నాం...జిల్లామంత్రులకు ఇప్పటికే ఉన్న ఇంచార్జి మంత్రి హోదాలు పీకేశారు...రానున్న కాలంలో ఈ మంత్రి పదవులు కూడా ఉంటాయో లేదో డౌట్ ఏ...ఇవ్వాళ చండూర్ లో జరుగుతున్న పనులన్నీ బిఆరెస్ సర్కార్ ఇచ్చిందే. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చందుకు మేము ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ పనులు మంజూరు ఇచ్చాము...మునుగోడులో ఇపుడు అక్కడక్కడా జరుగుతున్న పనులన్నీ కెసిఆర్ హయాంలోనివే...కమీషన్స్ కోసం పనులు అపుడు... బిల్లులు ఆపడం కాంగ్రెస్ నేతలకే చెల్లింది...

# జూలై 7న.....చలో ఈదుముడి

## ముదిగొండ వెంకటేశ్వర్లుఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:03నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ పిలుపుమేరకు మండల కేంద్రంలో జూలై 7 ఛలో ఈదుముడి వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం లో 21 మందితో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం జాతి ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణతో పాటు సమాజంలో ఉన్నటువంటి అనేక వర్గాల సమస్యల మీద ( వృద్ధులు వితంతువులు మరియు ఆసరా పింఛన్ల పెంపు , తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడి కి 6 కేజీల బియ్యం పెంపు , ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలు , ఆరోగ్యశ్రీ కార్డు , మరియు తెలంగాణ ఉద్యమ సాధనతో పాటు , ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు ) ఇలా అనేక అంశాల మీద పోరాటం చేసి సాధించిన ఘనత ఎంఆర్పిఎస్ కే దక్కుతుందని జూలై 7 నాటికి 31 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాదిగల పుణ్యక్షేత్రమైన ఈదుముడి గ్రామం లో జరిగే బహిరంగ సభను రాష్ట్రంలోని నలుమూలల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆది మల్ల శ్రీనివాస్ , ముదిగొండ శ్రీను , దుబ్బ వెంకటయ్య , అనుముల మేరయ్య ,చనగళ్ల వెంకన్న , బుడిగపాక విష్ణు , బుడిగపాక కార్తీక్ , సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి...

ప్రజాగొంతుక (పాపన్నపేట, జులై 3)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే ప్రకటించాలని తపస్ మండల శాఖ అధ్యక్షుడు మంగ నరసింహులు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పాపన్నపేట మండల పరిధిలోని వివిధ పాఠశాలలు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 53 శాతం పిఆర్సి ప్రకటించాలని, పెండింగ్ డిఎ లు చెల్లించాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ప్రవేశపెట్టాలని, ఉద్యోగులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సిఆర్పిల సమ్మె కాలపు జీతాలను ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి, తులసిరాం, రాజశేఖర్, ప్రవీణ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఆపివేయండి





ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల మున్సిపల్ పరిధిలోని వలిగొండ రోడ్డులో గల నాలా కల్వర్టు ను పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఇట్టి నాలాకి ఇరువైపులా నాలాను ఆక్రమిస్తూ ఇటీవల బోరు వేసి నిర్మాణాలు చేయుచున్నారు. ఇట్టి స్థలంలో గతంలో అక్రమ నిర్మాణాలు చేయగా అప్పటి కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం తొలగించడం జరిగినది. ఇప్పుడు మళ్లీ అదే స్థలంలో నిర్మాణాలు చేయుచున్నందున ఈ యొక్క వానాకాలంలో అధిక వర్షపాతం నమోదైతే ఊర చెరువు లో నుండి వచ్చిన నీరు బయటకు వెళ్లకుండా బ్యాక్ వాటర్ పెరిగి చౌటుప్పల్ పట్టణ ప్రజలకు ప్రమాదం పొంచి ఉన్నది కావున తక్షణమే ఇట్టి అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయుట గురించి స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మరియు చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ దగ్గర కొంతమంది కాంగ్రెస్ నాయకుల అండదండలతోటి గవర్నమెంట్ స్థలం కబ్జా చేసి బోరు వెయ్యడం జరిగింది ఈ యొక్క స్థలాన్ని రక్షించవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల భిక్షం గాచిడ్ రమణ గోని శంకరయ్య కంచర్ల గోవర్ధన్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు ఉబ్బు బిక్షపతి కట్ట కృష్ణ కాసుల వెంకటేశం గోశిక పురుషోత్తం వనం ధనంజయ కడారి ఐలయ్య ఉష్కాగుల నాగరాజు పబ్బు వంశీ గుండబోయిన వేణు ఓరగంటి భానుప్రకాష్ కానుగు శేఖర్ ఇటుకల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# గురుకులంలో ఉచితవైద్యశిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్






బెల్లంపల్లి జూన్ 3: తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకులంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ యశ్వంత్ చంద్ర ,డాక్టర్ వంశీ విద్యార్థులు పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. అలాగే ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అంజయ్య విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు. ప్రిన్సిపాల్ ఊటూరిసంతోష్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరం వల్ల విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి చదువులో ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు వెళ్తారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు, విమెన్ ఎంపవర్మెంట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర సువర్ణ , మెడికల్ కోఆర్డినేటర్ సిహెచ్ .సుదర్శన్ సభ్యులు ప్రభాకర్ ,సమ్మయ్య ,నరసయ్య మహేశ్వర్ రెడ్డి ,జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కలవల శంకర్.

**ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్**



మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఖరారైంది. డబ్ల్యూజెఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పార్వతి రాజేష్, జిల్లా అధ్యక్షులు పార్వతి సురేష్, క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కో ఆర్డినేటర్ దుస్స శివప్రసాద్ లు కమిటీ వివరాలు ప్రకటించారు. అధ్యక్షులుగా కలవల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రామిల్ల శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా తూముల భవిష్యత్, రామిడి సాయి సృజన్, కోశాధికారిగా పరికిపండ్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా మేరుగు నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎలకటూరి నరేష్, సంయుక్త కార్యదర్శిగా పోలుదాసరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు గా కందుల ప్రవీణ్, నరెడ్ల వెంకన్న సలహాదారులుగా కనుకుంట్ల సుభాష్ ,సభ్యులుగా కరెడ్ల రఘు, దండు సదానందం, మామిడాల రవీందర్ పినుమల్ల సుదర్శన్ లను ఏకగ్రీవంగా సభ్యులందరి సమక్షంలో ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శు లు మీడియాతో మాట్లాడుతూ, క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని, జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. సంఘ సభ్యులందరి భవిష్యత్తు కోసం త్వరలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంఘాలతో చర్చించనున్నట్లు చెప్పారు. ఐక్యత, నిజాయితీ ముఖ్యం.– పార్వతి సురేష్. జర్నలిస్టులందరిలో ఐక్యత, నిజాయితీ ఎంతో ముఖ్యమని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పార్వతి సురేష్ అన్నారు. నిజాయితీగా వార్తలు రాయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేసినప్పుడే విలేకరికి సరైన గుర్తింపు వస్తుందని ఆ దిశగా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వార్థపు అధికారులు , రాజకీయ నాయకులు జర్నలిస్టులలో అనైక్యతకు ప్రయత్నిస్తూ ఉంటారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజెఐ జిల్లా కోశాధికారి దేగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మామిడాల రవీందర్ జిల్లా నాయకులు మాసు రాకేష్ లు పాల్గొన్నారు.



## మల్దకల్ మండల కేంద్రంలో

# ప్రపంచ మెకానిక్స్ డే వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 3 (మల్దకల్)

ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా మోటర్ సైకిల్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మల్దకల్ ఎస్ఐ నందికర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముందుగా మెకానికుల అందరికీ ప్రపంచ మెకానిక్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కాలం పరిమితి చెందిన వాహనాలు నడపకూడదు అని , అందరూ ప్రతి మెకానిక్ గుర్తింపు కార్డులు కచ్చితంగా ఉండాలి అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాటికుంట మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మెకానిక్ అసోసియేషన్, సీనియర్స్ , మెకానికులు పాల్గొని ప్రోగ్రాంని విజయవంతం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 04 జులై 2025

# శ్రీ గురు పీఠంలో పౌర్ణమి ప్రత్యేక పూజలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జులై 2:





మెదక్ జిల్లా.శివంపేట మండలం,గూడూరు శ్రీ గురు పీఠంలో గురువారం పౌర్ణమి పర్వదినం సందర్భంగా దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా అభిషేకం, అర్చన,విశేష పూజలు, పూజ అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది. అన్న వితరణ కార్యక్రమాన్ని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శ్రీ గురు పీఠం ట్రస్ట్ సేవా సమితి సభ్యులు కొంతన్ పల్లి సత్యనారాయణ, బల్కంపేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గణిత టీచర్ గా మారిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 3)







గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి వసతులు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత, ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులతో గణిత టీచర్ గా మారి గణిత పాఠాలు బోధించారు . దాదాపు 30 నిమిషాల పాటు గణితం ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ గణితం లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధిస్తూనే సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు.విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంక్షేమ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ యూనిఫామ్, టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ అందిస్తున్నామన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని విద్యార్థులు సంతృప్తితో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు.కలెక్టర్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బి స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేద్దాం

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ,ఎల్బీ స్టేడియంలో రేపు జరగబోయే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని స్పీకర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రేపు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరయ్యే ఈ సభకు వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున్న హాజరుకావాలన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో భావి ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో,రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా ఈ మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని,దేశంలో మోడీ చేస్తున్న బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల,జిల్లా స్థాయి నాయకులతో జరిగే సమావేశానికి అందరూ హాజరయ్యి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు,టోపాజీ అనంత కిషన్ స్థానిక ప్రజాప్రథినిధులు, నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

అరుణాచలగిరి ప్రదర్శనచేయాలనుకునే భక్తులకు శుభవార్త
పరిగి డిపో మేనేజర్ వై సుఖేందర్ రెడ్డి
(ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, పరిగి నియోజకవర్గ ప్రజలందరూ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పరిగి డిపో మేనేజర్ వై సుఖేందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి డిపో నుండి ఈనెల 10 గురువారం గురు పౌర్ణమి పర్వదినాన ప్రసిద్ధ,పవిత్ర అరుణాచలం పుణ్యక్షేత్రంలో గిరి ప్రదర్శన చేయాలనుకునే వారు పరిగి వికారాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పరిగి డిపో వారు ఒక ప్రత్యేక, అధునాతన సూపర్ లగ్జరీ బస్సు నడపాలని నిర్ణయించారు,ఈ బస్సు ఈనెల 08.07.2025 మంగళవారం సాయంత్రం 7 గంటలకు పరిగి నుండి బయలుదేరి తేదీ 09.07.205 న ఆంధ్ర ప్రదేశ్ లోని కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనం,వేలూరు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి(గోల్డెన్ టెంపుల్)దర్శనం అనంతరం 10 న అరుణాచలం గిరి ప్రదక్షణ,దర్శనం పూర్తయిన తర్వాత 11 రోజున తిరుగు ప్రయాణంలో శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం దర్శనం చేసుకొని 11.07.2025 సాయంత్రం 4.00 గంటలకు పరిగి చేరుకుంటుంది టిక్కెట్ ధర ఒక్కొక్కరికి లిపెద్దలకు 3500,పిల్లలకు 2000 రూపాయలు రిజర్వేషన్ ఛార్జ్ లు ఆధానం గా చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలి,అడ్వాన్స్ బుకింగ్, మరిన్ని వివరాలకు కొరకు సంప్రదించవలసిన నెంబర్,9490215648,9440313917,7569065644,సంప్రదించగలరు,కావున భక్తులందరూ పవిత్రమైన ఈ గురు పౌర్ణమి రోజున అరుణాచలేశ్వరుడిని దర్శించి సకల సుఖాలు పొందవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పరిగి డిపో మేనేజర్ వై సుఖేందర్ రెడ్డి అన్నారు.

# బర్కత్ పల్లి గ్రామంలో నీటి కోసం కష్టాలు పడుతున్న గ్రామస్తులు

నీళ్ల కోసం పరిగి ఎంపీడీఓ ఆఫీసు ముందు బైఠాయించిన బర్కత్ పల్లి గ్రామస్థులు
గ్రామస్థుల వినతి పత్రం తీసుకునే అధికారులు కూడా లేరు
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)







పరిగి నియోజకవర్గం,పరిగి మండల మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామంలో త్రాగు నీళ్లు లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు వారి గ్రామంలో నీటి కొరత తీర్చే నాధుడు లేక నీళ్ల బిందెలు పట్టుకొని పరిగి మండల ఎంపీడీఓ ఆఫీసు ముందు బైఠాయించి ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసి బర్కత్ పల్లి గ్రామస్థుల కష్టాలను తమ బాధలను తెలపడానికి వస్తే, అధికారులు ఎవరు పట్టించుకోక పోవడంతో వినతి పత్రం రాసి గ్రామస్థుల సంతకాలతో నిరసన వ్యక్తం చేశారు, తమ బాధ పట్టించుకునే నాధుడే లేదు అని, గ్రామస్థులు తెలిపారు, ఇందిరమ్మ రాజ్యంలో, త్రాగు నీళ్ల కోసం నానాతంటాలు పడుతున్న బర్కత్ పల్లి గ్రామస్తులు పరిగి నియోజకవర్గ ప్రజలు,ఈ కార్యక్రమంలో బర్కత్ పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన మారుతీ కిరణ్ బూనేటి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు
ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని తార్నాకలోని వారి స్వగృహం లో కలిసి షాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి, వారితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, బిజెపి పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ,పరిగి పట్టణ బాలకృష్ణ రెడ్డి,చౌడపూర్ మండల్ అధ్యక్షులు శ్రీనివాస్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు నరసింహ, కుల్కచర్ల మండల మండల అధ్యక్షులు గుండాల వెంకటయ్య,గండీడ్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు అనసూయ శ్యాంసుందర్, కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,



# మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,పరిగి మున్సిపల్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మద్ తాజుద్దీన్ విద్యుత్ షాక్ తో మరణించడంతో కలవలేని పరిస్థితిలో ఉన్నందున వారి ఇంటికి వెళ్లి తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ ఇసుబ్,మాజీ కౌన్సిలర్ తాహేర్,జేఏసీ రవి, గౌస్ పాషా, కలిల్ భాయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏకరూప దుస్తులు వచ్చేది ఎన్నడో?

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 3:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఈకరూప దుస్తులు వచ్చేది ఎప్పుడో, పాఠశాలలో ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ ఏకరూప దుస్తువులు మండలంలోని కొన్ని పాఠశాలల విద్యార్థులకు రావడం, కొన్ని పాఠశాలల విద్యార్థులకు రాకపోవడంతో విద్యార్థులు రంగురంగుల దుస్తువులతో పాఠశాలకు వెళ్ళవలసి వస్తుంది. కావున ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తొందర్లో వచ్చే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# ప్రాణాలు పోతేనే ట్రాన్స్ పరం తొలగిస్తారా

వలిగొండ జులై 4 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బొలుగుల భాగ్యమ్మ భర్త ఉప్పలయ్య తన ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఉండడంవల్ల వచ్చిపోయే ప్రజల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారని ఆమె గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు కొద్దిరోజుల క్రితం కరెంట్ షాక్ తో నాలుగు గొర్రెలు చనిపోయాయని నాకు కరెంట్ షాక్ రావడంతో రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందానని ఇట్టి విషయంపై ఎన్నిసార్లు అధికారులకు తెలిపిన అధికారులు పట్టించుకోలేదని ఆమె అన్నారు ప్రాణాలు పోతే తప్ప ప్రాణ నష్టం జరిగితే తప్ప ట్రాన్స్ పరం తొలగించరా అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యుత్ అధికారులు వెంటనే ట్రాన్స్ఫారం మరొకచోటికి మార్చాలని ఆమె డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బండారు నరసింహారెడ్డి చిలక మద్రి కనకాచారి బండి రవి కుమార్ బోగారం దాసు కొలెపాక చెన్నయ్య మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కవిత లేఖ 'నవ్వి పోదురు గాక నాకేమి సిగ్గు' అన్నట్టు ఉంది

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఎమ్మెల్సీ కవిత ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాయడం విడ్డూరం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య అన్నారు. కవిత జాగృతి తరపున రాశారా...? బీఆర్ఎస్ తరపున రాశారా క్లారిటీ లేదన్నారు. మల్లికార్జున్ ఖర్గేకి ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడం వింతగా, విచిత్రంగా ఉందన్నారు. కవిత లెటర్ రాయడం నవ్వి పోదురు గాక నాకేమి సిగ్గు అన్నట్టు ఉందన్నారు. 10 ఏళ్ళు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం వెలగబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు తగ్గించింది కేసీఆర్ కదా...? పదేళ్లలో బీసీల గురించి కవిత మాట్లాడినట్లు ఒక్క క్లిపింగ్ చూపించగలరా...? రాజకీయ శూన్యంలో కవిత మనుగడ కోసం బీసీల జపం చేస్తున్నారని అన్నారు. బీసీల గురించి మాట్లాడటానికి కవితకు అర్హత లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ పార్టీ అండ అన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, వైద్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతం అన్నారు. బీసీల గురించి కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ సమయంలో కవిత లిక్కర్ స్కాంలో జైల్లో ఊచలు లెక్కపెడుతున్నారని అన్నారు.నిరుద్యోగుల ఉసురు తగిలి బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందన్నారు. పదేళ్ల లో సాటి మహిళల గురుంచి కవిత ఏనాడైనా మాట్లాడారా.? బనకచర్లపై రేవంత్ చేసిన సవాల్ కి హరీష్ రావు సిద్ధమా.? ఆ నాడు ఏపీ ప్రభుత్వ నేతలతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగింది మీరు కాదా.? రోజా ఇంట్లో చేపల పులుసు తిని నీటి వాటా విషయంలో కాంప్రమైజ్ అయింది మీరు కాదా.? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.బనకచర్ల విషయంలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నాయకుడి నియమించలేని స్థితిలో బీజేపీ ఉండటం విచారకరం అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. లాల్ బహదూర్ స్టేడియంలో తలపెట్టిన సామాజిక న్యాయ సమర భేరి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య పిలుపు నిచ్చారు. రైతు భరోసా పేరిట 9 రోజుల్లో 9 వెలు కోట్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది.. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఆస్తి పంపకాల వాట తెగిందా అని కవితని సూటిగా అడుగుతున్నా.. ఏ రోకో చేసినా సరే.. పదేళ్లు ఏం చేశారో చెప్పి రైల్ రోకో చేయండన్నారు. కిషన్ రెడ్డి - కేసీఆర్‌లది ఫెవికాల్ బంధం అన్నారు. మతతత్వ పార్టీతో లౌకిక వాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు.



# దరువు అంజన్నకు జర్నలిస్టు విశ్వకర్మ సంఘాల సన్మానం

ప్రభుత్వానికి నిబద్ధుడనై పనిచేస్తానన్న అంజన్న
ప్రజా గొంతుక హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్న ను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి, ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు, గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, జగద్గిరిగుట్టలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో, జగద్గిరిగుట్ట బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో జర్నలిస్ట్ ఎమ్మార్పీఎస్ సిపిఐ సంఘాల నాయకులు, గాజులరామారంలో విశ్వకర్మ విజ్ఞాన సమితి నాయకులు అంజన్నను సత్కరించారు, వైద్యరత్న సత్యనారాయణ, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపకులు విజయ్, సాజిద్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సాయి పంతులు, నవీనాచార్యులు, శివాజీ, సెల్వరాజ్ శ్యామ్, జర్నలిస్ట్ నాయకులు దప్పు రామస్వామి, తొండ వెంకట్ బాలరాజు సాయిరాజ్ మల్లేష్ రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గన్న, విశ్వకర్మ సేవా సంఘం నాయకులు బ్రహ్మానంద చారి,కృష్ణ చారి, కళాకారుడు తాండూర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయండి.

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 03:



మెదక్ జిల్లా .శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ఎన్ ఎస్ యు ఐ నాయకులకు యువజన సంఘం నాయకులకు మహిళా సంఘం నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అందరికి నమస్కారం. గురువారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ నగరంలోని లాల్ బహుదూర్ స్టేడియం లో జరిగే గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమం కలదు.ఈ బహిరంగ సభలో ఎఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ కార్గే ,ఏసీ ప్రధాన కార్యదర్శి శ్రీ కెసి వేణుగోపాల్,ఎసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు మంత్రివర్గ సభ్యులు ఏఐసీసీ నాయకులు సీనియర్ నాయకులు టిపిసిసి సీనియర్ నాయకులు పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమానికి విధిగా రావలసిందిగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాజి రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆదేశించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కూడా సభా సమయానికి వచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా మనవి.

# విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం కొత్తగూడెం పట్టణంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ.ఎఫ్.టి.యూ) కార్యాలయంలో జిల్లా నాయకుడు టీ.అరుణ్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.ఈ సమావేశంకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ వేల,కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని, రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా కార్పొరేటు, ప్రైవేటు విద్యాసంస్థల్లో చేరిన విద్యార్థులు ఆర్థికపరంగా మానసిక వేదనను ఎదుర్కొంటున్నారని, దీనిని సాకుగా చూపుతూ విద్యార్థులకు వారి ధ్రువీకరణ పత్రాలను విద్యాసంస్థలు విద్యార్థులకు ఇవ్వడం లేదని, ప్రజా పాలనంటు గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచేసుకుని రెండో సంవత్సరం పూర్తి కావస్తున్న విద్యారంగాన్ని కనీస పట్టించుకునే పరిస్థితిలో లేదని, విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా విద్యాశాఖను తన వద్దనే పెట్టుకున్నా ముఖ్యమంత్రి పెండింగ్ లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని, అనేక సమస్యల నడుమనే ఈ విద్యా సంవత్సరానికి ప్రారంభించారు అని అటు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర యూనివర్సిటీలపై పెత్తనం కొరకు యూజీసీ నిబంధనలను సడలిస్తు నూతన నిబంధనలను తీసుకొస్తుంది అని, నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగానికి మతం రంగు పుస్తున్నారు అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిరుకరుస్తూ కార్పొరేట్, ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను సమస్యలకు నిలయాలుగా మారుస్తున్నారని, విద్యని పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మార్చే కుట్రే అని, తక్షణమే పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని, ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె గణేష్, బి.హరి లాల్ టీ. కవినప్రియ తదితరులు పాల్గొన్నారు.




# పెట్రోల్ బంకులపై అధికారులు దృష్టి సహకరించండి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 2:

మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంకులలో కనీస సౌకర్యాలు లేక వాహన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. ఉచిత ఎయిర్ పంపింగ్, ఫైర్ సేఫ్టీ, ఇంధన నాణ్యత పరీక్ష సౌకర్యం, ఫిర్యాదుల పెట్టే, ధరల పట్టిక,ప్రథమ చికిత్స కిట్టు, తాగునీరు, మరుగుదొడ్లు, అత్యవసర సేవలు అందుబాటులో లేవన్నారు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన వినియోగదారులు, కోరుతున్నారు.

# బైరాన్ పల్లి గ్రామం లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూలు మరియు సాక్సుల పంపిణీ

ప్రజా గొంతుక ప్రతినిది // ( ఏలూరి, బాలకృష్ణ ) :: జులై 3




దూల్మిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామంప్రాథమిక పాఠశాలలో 1 తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 60 మంది విద్యార్థులకు క్రి.శే. రామిని చంద్రయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు రామిని విరేశం షూస్ లు మరియు రెండు జతల సాక్స్ లు డొనేషన్ గా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి దూల్మిట్ట మండల విద్యాధికారి ఎం ఆంజనేయులు గారి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు షూస్ లు మరియు సాక్సు లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎం.పి.పి.ఎస్ బైరాన్ పల్లి పాఠశాలలో ఉన్నటువంటి సదుపాయాలను ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని,విద్య అనేది చీకటి నుండి వెలుగు లోకి వెళ్ళే ఉద్యమం వంటిది అని తెలియజేశారు.మనం చదివే చదువులు పది మార్కుల కోసం కాదు, పెను మార్పుల కోసం అని విద్యార్థులకు సూచించారు.తదనంతరం రామిని విరేషం గారికి మరియు ఈ యొక్క కార్యక్రమానికి సహకరించినటువంటి వంటేరు సిద్దారెడ్డి కి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం మీనాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం వారు, వివేక్, సురేష్ , మరియు కొలుపుల రాములు, గ్రామ పెద్దలు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

6

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం 04 జులై 2025

# గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

ధర్తీ హబ్ జన గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం వల్ల కలిగే ఉపయోగాలను తండావాసులు సద్వినియోగం చేసుకోవాలి.
కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):





గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నాయి.వికారాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి ఆదేశాల అనుసారంగా కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూరు గళ్ళ బసప్ప సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, హరి ప్రసాద్,పాండు,పురుషోత్తం ల చేత గిరిజన ప్రాంతాలలో సర్వే చేయించడం జరిగింది.ఈ సందర్భంగా బసప్ప మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కొరకు గురువారం చౌడపూర్ మండల పరిధిలోని అడవి వెంకటాపూర్, తండా శివరాం నాయక్ తండ,మక్త వెంకటాపూర్ తండాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ సర్వే చేయించడం జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధర్తీ హబ్ జన గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం వల్ల కలిగే ఉపయోగాలను తండావాసులకు తెలియజేశారు. దేశంలో ఉన్న గిరిజన వాసులకు ఈ పథకం ద్వారా ఐదు కోట్ల వరకు ప్రయోజనాలు పొందుతారని తెలిపారు.ముఖ్యంగా గిరిజన యువతకు మెరుగైన విద్య అవకాశాలు లభించినప్పుడే వారు అని రంగాలలో రాణిస్తారని సూచించారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో వారు చదువుకోవడానికి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకొని నిర్మిస్తుందని అన్నారు. గిరిజనులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్య, ఆరోగ్యం వంటి సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు.



# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి:

జిల్లా తాపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ డిమాండ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 03:

మెదక్ జిల్లా.చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి ని నియమించాలని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ జిల్లా నాయకులు సిద్దిరెడ్డి మధునాల శ్రీనివాస్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఫామ్ ఆయిల్ తోటతో రైతులకు అధిక లాభాలు

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 03:

మెదక్ జిల్లా. శివంపేట మండల రైతులకు బంగారం లాంటి పంటని ఇప్పటికీ కోతులతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఫామ్ ఆయిల్ సాగు వల్ల రెట్టిపాదం పొందవచ్చునని వరి పంటకు ప్రత్యామ్నాయంగా సాగు చేయవచ్చునని మండల వ్యవసాయ అధికారిని లావణ్య వివరించారు. ఆయిల్ పంప్ అంట మంచి దిగబడును ఇస్తుంది. ఈ విధంగా పెద్ద గొట్టిముక్కుల గ్రామానికి చెందిన గడ్డం జ్యోతి రెండు సంవత్సరాల వయసున్న ఆయిల్ ఫామ్ తోటను సందర్శించడం జరిగింది.ఒక ఎకరా వారికి సరిపోయే నీటితో నాలుగెకరాల ఫామ్ అయిల్ తోట సాగు చేయొచ్చిన అని అన్నారు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నీరుగా కంపెనీ వాళ్ళే ఫామ్ ఆయిల్ గెలలను కొనుగోలు చేస్తారని ఎకరానికి 57 చెట్లు వేసుకోవచ్చని ఒక చెట్టు 200 రూపాయలు ఉంటే ప్రభుత్వం 20 రూపాయలకే రైతులకు అందించడం జరుగుతుందని మరియు డ్రిప్ లో కూడా ఎస్సీ ఎస్టీ రైతులకి 100% బీసీ రైతులకు 90 శాతం ఓసి రైతులకి 80% సబ్సిడీలతో కూడిన రైతుల కూడా అందుతుందని మరియు పామాయిల్ వేసుకున్న రైతులకు రైతుబంధు తో పాటు సంవత్సరానికి 4200 ఎకరానికి సాగు ఖర్చుల కింద ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి రైతులందరూ ఆయిల్ ఫామ్ వేసుకోవాల్సిందిగా కోరారు వ్యవసాయ అధికారినితోపాటు కంపెనీ ప్రతినిధి అజయ్ కుమార్ ఉన్నారు. ఆయిల్ ఫామ్ వెయ్యాలనుకునే రైతులు మండల వ్యవసాయ ఆఫీసుకు లేదా ఈ నెంబర్ కి కాల్ చేయాల్సిందిగా కోరారు. 89777 25906.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్, జులై 3/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



కొత్తగూడెం మండలంలోని రైటర్ బస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులు, మరియు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.కలెక్టర్ మొదట రైటర్ బస్తీ పాఠశాలకు వెళ్ళారు. అక్కడ 3వ మరియు 4వ తరగతి విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా, విద్యార్థులు రాసిన నోట్ పుస్తకాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వారి రాత నైపుణ్యాలను అంచనా వేశారు. విద్యా బోధన నాణ్యతపై ఆయన పలు సూచనలు ఇచ్చారు.అనంతరం, కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రంలో సిబ్బంది అనుసరిస్తున్న బోధనా విధానాలను పరిశీలించారు. దివ్యాంగులైన పిల్లలకు అందించే విద్య, శిక్షణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోధనా సామాగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని మరియు విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ప్రదర్శనలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. భవిత కేంద్రం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు, ఇది అక్కడి సిబ్బందికి, విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చింది.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ కూడా ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రత్యేక విద్యా కేంద్రాలపై కలెక్టర్ చూపిస్తున్న శ్రద్ధ, వాటి అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రశంసనీయం అని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు విద్యా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంచుతాయని, తద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.



# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం.. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశం.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు

మండలంలోని కొప్పోలు,పిట్టలగూడెం, చామలేడు, గుర్రంపోడు, తేనెపల్లి కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలలో యుటీ ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ వెంకటేశం కోరినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, ఉపాధ్యక్షులు యాదగిరి, సురేష్, వీరన్న, విజయేందర్, శ్రీనివాస్ గిరిబాబు, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్, కురుమలగూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మరియు పెండింగ్‌లో ఉన్న పనులపై ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, మరియు చెట్లు నాలుగు రోజుల్లో తొలగించాలని అట్టి రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్ మరియు ఫారెస్ట్ అధికారుల్ని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. కురుమలగూడ జెఎన్ఆర్ఎం అపార్ట్మెంట్ వాసులకి త్రాగడానికి మంచినీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల్ని ఆదేశించారు. పలు అభివృద్ధి పనులు టెండర్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితిపై ఆరా తీయగా, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణమని స్పష్టమైందన్నారు. నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని, అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్ట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలని, అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ, ఫారెస్ట్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల అధికారులు, మున్సిపల్ డీఈ, ఏఈలు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు అభయ హస్తంగా మారిన పిఎంకె ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

అనాధలకు అభాగ్యులకు పేద పిల్లలకు సేవ చేయాలని సంకల్పంతో పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ సంస్థ ఏర్పాటు చేసి చేయూతను నందిస్తున్నారు.జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలను పంపిణీ చేశారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమైన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి అండగా మేమున్నామని అభయహస్తం అందిస్తున్నారు పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు. గతంలో పాఠశాలలో ఇదే తరహాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించడం జరిగిందని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన చిన్నారులకు చేయూతనందిస్తున్న పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులు దెబ్బట రవీందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాం నాయక్ ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, రంజిత్ కుమార్ గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ గుడ్ల రాజు, బండారి శ్రీనివాస్ యాదవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయం

కెమికల్ రసాయనాలను తరిమికొడదాం పకృతి వ్యవసాయాన్ని అనుసరిద్దాం కోరపల్లి రైతులు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్




గ్రామ అనారోగ్య సమస్యలు అరికట్టాలి అంటే రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలిగ్రామ నవనిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా మన ఇంటి మందం మన పంట అనే సంకల్పంతో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతిలో లభించే సహజ వనరులతో వ్యవసాయం చేయాలని ఆలోచనతో వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గురువారం రోజున ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోతరవేన కుమారస్వామి సార్ గారి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ఎలాంటి రసాయన మందులు వాడకుండా దేశీ ఆవు యొక్క పేడ, మూత్రం తో ఏ విధంగా వ్యవసాయం చేయాలో వివరించడం జరిగింది. ప్రస్తుతం రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడడం వలన భూసారం తగ్గడం మరియు రసాయనాలు ఎక్కువగా వాడిన ఆహారం తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు మనం ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పడం జరిగింది . ఇందులో భాగంగా రైతులు ముందుకు రావడం జరిగింది వారు ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర పల్లి ఫీల్డ్ కోఆర్డినేటర్ గిరవేన అభిషేక్ యాదవ్ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చిన రైతులు పాల్గొనడం జరిగింది.మ నవనిర్మాణ సమితి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా మన ఇంటి మందం మన పంట అనే సంకల్పంతో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతిలో లభించే సహజ వనరులతో వ్యవసాయం చేయాలని ఆలోచనతో వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గురువారం రోజున ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోఆర్డినేటర్ పోతరవేన కుమారస్వామి సార్ గారి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ఎలాంటి రసాయన మందులు వాడకుండా దేశీ ఆవు యొక్క పేడ, మూత్రం తో ఏ విధంగా వ్యవసాయం చేయాలో వివరించడం జరిగింది. ప్రస్తుతం రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడడం వలన భూసారం తగ్గడం మరియు రసాయనాలు ఎక్కువగా వాడిన ఆహారం తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు మనం ప్రకృతి వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పడం జరిగింది . ఇందులో భాగంగా రైతులు ముందుకు రావడం జరిగింది వారు ఎలాంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర పల్లి ఫీల్డ్ కోఆర్డినేటర్ గిరవేన అభిషేక్ యాదవ్ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చిన రైతులు పాల్గొనడం జరిగింది.

## రెండు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జులై 3,





పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలో ఎన్నో అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్, ఈరోజు లింగంపల్లి ఫ్లైఓవర్ కింద చనిపోయి పడి ఉన్న ఒక శవాన్ని గుర్తించిన పోలీసులు అంత్యక్రియల కోసం ఎండీర్ ఫౌండేషన్ ను సంప్రదించడం జరిగింది, అలాగే కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాచకుడు చనిపోయిన విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వాళ్లకి ఎవరూ లేకపోవడంతో ఎండీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. సమాజం పట్ల మాకు ఉన్న బాధ్యతను నిర్వర్తించడానికి ఎప్పటికీ దేవేందర్ రాజు మరియు పృథ్వీరాజ్ సహకారంతో కృషి చేస్తామని ఎండీర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అన్నారు.



## గురుకుల పాఠశాలలో ఆహార నాణ్యత కరువైన వైనం

చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తలు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండల కేంద్రంలోని గొల్లపల్లి వద్ద గల గురుకుల పాఠశాలలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో “బడి బాట” కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా తరగతి గదులు, వంట గది, బాత్రూమ్ తనికి చేశారు.తనిఖీలో ఆహార నాణ్యత కరువైన వైనం వెలుగు చూసింది నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్య దెబ్బతింటే బాద్యులు ఎవరు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పూలపల్లి పృథ్వీరాజ్, రవికుమార్( ఆర్కె ), యం.డి ఆసిఫ్, ఉప సర్పంచ్ భాస్కర్, అప్పారెడ్డిగూడెం కార్తీక్ , యం.డి అమాన్, సైఫ్ అలీఖాన్, యు.అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## మా గ్రామానికి అంగన్వాడి ఏర్పాటు చేయాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 3 (ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం తూర్పు తాండ గ్రామంలో ఇప్పటివరకు కూడా అంగన్వాడీ కేంద్రం లేదని స్థానిక ప్రజలు తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. అంగన్వాడి భవనము లేక బాల్య విద్యార్థులు, ఆరుబయటే ఆడుకుంటున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు కాస్త అక్షర జ్ఞానం నేర్పి, పౌష్టికాహారం అందించే వయసులో సరైన వసతులు లేకపోవడం దారుణమన్నారు. ఉన్నత అధికారులు, ప్రభుత్వం స్పందించి అంగన్వాడి భవనాన్ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కోరారు.

## ద్యాగదొడ్డిలో ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు...

నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు,
-తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 3 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల పరిధిలోని ద్యాగదొడ్డి గ్రామంలో ప్రమాదకరంగా విద్యుత్తు వైర్లు వేలాడుతూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అట్టి సమస్యను పరిష్కరించకుండా సంబంధిత అధికారులు చూసి చూడనట్లువ్యవహరిస్తున్నారనికాలనీవాసులుమండిపడుతున్నారు. ఈ సమస్య గత నెల నుంచి ఎదురవుతూ ప్రమాద భరితంగా మారిందని, విద్యుత్ వైర్లు ఓ చెట్టుకు కమ్ముకొని వుండగా వర్షాల సమయంలో చాలా ఇండ్లకు అర్త్ వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతూ భయాందోళనకుగురవుతున్నామని కాలనీవాసులు తెలిపారు. కావున ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులను వేడుకుంటున్నారు.



## రాయికల్ మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





గురువారం రోజున రాయికల్ మండల కేంద్రంలో సామాజికఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి జిల్లాకలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలి ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా ఆరోగ్య కేంద్రంలో పరిశు భ్రంగా.ఉండేలా చూడాలని అధికారులకు సూచించారుకలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ ,ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రవేట్ స్కూల్ పై చర్యలు ఏవి?

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టిఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు స్కూలు చట్టవిరుద్ధంగా స్కూల్లో ముందర ఇష్టం వచ్చినట్లు గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల మంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్ డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తూ ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే దిక్కారంతో ఉన్నటువంటి ప్రవేటు స్కూల్ ల పైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకొని చట్ట విరుద్ధంగా నడుస్తున్నటువంటి స్కూల్లను వెంటనే సీజ్ చేయాలని శంషాబాద్ మండల ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకి వెళ్తుందని వారికి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్ . పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 04 జులై 2025



# టీబి ముక్త్ భారత్ ను విజయవంతం చేయాలి..

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.గురువారం రాయికల్ మండలం అయోధ్య ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.. గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.. వర్షాకాలంలో సీజన్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, జ్వర సర్వేను పూర్తి చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్ హెచ్ ఇ ఓ సాగర్ రావు, సూపర్వైజర్లు ఇల్లెందుల శ్రీనివాస్ , మన్నిడి శ్రీనివాస్, ఎం ఎల్ హెచ్ పి లు ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇళ్లకు మట్టి ఎక్కడ?.

మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో. టిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ మాట్లాడుతూ...పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుంది చాలా గ్రామాలలో బేస్మెంట్ వరకి కట్టడం పూర్తయింది. అయినప్పటికీ ఆ పునాదిలో మట్టి నింపుకునే అవకాశం ప్రభుత్వం కల్పించాలని అర్హులు అయితే ఎవరైతే ఉన్నారో వారందరినీ గుర్తించి వెంటనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి సొంత గ్రామంలోనే మట్టి తీసుకునే అవకాశం కల్పించాలి ఇప్పటికే చాలా గ్రామాలలో పనులన్నీ ఆగిపోయి ఉన్నాయి ప్రభుత్వం ఇప్పటికైనా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాదు మట్టి కూడా కల్పించే విధంగా చూడాలని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్ తెలియజేశారు



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వెంపటి గురుాజీ, జిల్లా అధ్యక్షురాలు తాటి పాముల నాగలక్ష్మి ప్రజా గొంతుక న్యూస్, (జులై 03)సూర్యాపేట :

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈనెల 9తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వెంపటి గురుాజీ, జిల్లా అధ్యక్షురాలు తాటిపాముల నాగలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కుడ కుడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చివ్వెంల కార్యాలయంలో సార్వత్రిక సమ్మె నోటీసులు కార్యాలయ సిబ్బంది కి గురువారం అందజేసి మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో పని చేసే ఉద్యోగులకు సరైన వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్లకు పని భారాన్ని తగ్గిస్తూ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సమాన పనికి సమాన వేతనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేలా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో సభ్యులు అనసూయ, రాధిక, రాములమ్మ, యమున, సైదమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు

# జులై 4న ఎల్బీ స్టేడియంలో ఖర్గే సభను దిగ్విజయం చేద్దాం.

పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ పిలుపు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 03:



రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు.కావున నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామా, మండలాల పట్టణాల అధ్యక్షులు,హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పోతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య ఉద్యోగలివిరమణ

శాలువాతో సత్కరించి జ్ఞాపికనుఅందజేసిన -జక్కలి వెంకట్ రెడ్డి
మేడిపల్లి మండలం 3 జులై 2025 ప్రజా గొంతుక ప్రతినిధి





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ ఉపాధ్యాయులుగా సేవలందించిన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఎం. కన్వేన్షన్ నందు ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, పాల్గొని కృష్ణయ్య కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.మారోజు కృష్ణయ్య నిరంతర సేవలు ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా గౌరవించడమే కాకుండా, విద్యార్థుల ప్రగతికి చేసిన కృషి అందరి ప్రశంసలను పొందారు. విద్యా రంగంలో ఆయన చేసిన ఎనలేనిసేవలు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు.విద్యార్థులు స్వయంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలోచనాత్మక సంభాషణలు, కృతజ్ఞత గీతాలు సమర్పిస్తూ తమ అనుబంధాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ.,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు జావీద్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, (పి.ఆర్. టి.యు) రాష్ట్రనాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ చిత్రపటం బహుకరణ

విద్యార్థులు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోని, వారి ఆశయ సాధనకై కృషి చేయాలి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలకు కులకచర్ల బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కొండ అంజిలయ్య ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని పాఠశాలకు బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకోని,వారి ఆశయ సాధనకై కృషి చేయాలని అన్నారు అదేవిధంగా మహనీయుల చిత్రపటాన్ని అందజేసినందుకు వారికి పాఠశాల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ పర్వతాపురం వెంకటయ్య,బీజేపీ బూత్ అధ్యక్షులు గంగాపురం రామకృష్ణ మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.





# మెకానిక్ గౌరవ సంఘం అధ్యక్షునిగా తూముల నరేష్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల గురువారం జులై 3న ప్రపంచ మెకానిక్ డే పురస్కరించుకొని టూవీలర్ మెకానిక్ అండ్ వర్కర్స్ సొసైటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించినారు గౌరవాధ్యక్షులుగా కాంగ్రెస్ నాయకుడు తూముల నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ణ కంటి రవీందర్ తెలియజేసినారు మెకానిక్ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. మెకానికులను అసంఘటిత కార్మికుల కింద గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేసినారు

# బిజెపి రాయికల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 3



జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు ఆదేశానుసారము గురువారము రాయికల్ మండల అధ్యక్షుడు ఆకులమహేష్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మండల ప్రధాన కార్యదర్శి గా బండారి సాయిరాజ్ గౌడ్ ఉపాధ్యక్షులు గా మోత్కూరి శ్రీనివాస్. వట్టిమల్ల శ్రీను, ఉడుత రవీందర్, సంకోజీ మహేష్ కార్యదర్శులు గా గడ్డం సబితా, సుంకిశాల సత్తయ్య, ముడపెల్లి వేణు, నల్లాల శేఖర్ కోశాధికారీగా చింత రాజేష్ మరియు 46 మంది కార్యవర్గ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని విస్తరింపజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆకులమహేష్ మాట్లాడుతూ, ప్రధాని మోడీ ఆశయ సాధనకు,బిజెపి పార్టీ అభివృద్ధికి నూతన కమిటీ సహకారంతో కృషి చేస్తామని, అందరినీ కలుపుకొని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబుకు, ఎంపీ ధర్మపురి అరవింద్ కు,మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణకు, మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ కు, మాజీ మండల అధ్యక్షుడు అన్నవేణి వేణు కు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛతలోప్రజలు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 03 (ప్రజాగొంతుక) : స్వచ్ఛతలో ప్రజలూ భాగస్వాములు కావాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బెల్ చౌరస్తా వరకు, అదేవిధంగా సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు 3 స్వచ్ ఆటోలను ఎమ్మెల్యే చందానగర్ డీసీ మోహన్ రెడ్డి, ఏఎంఓహెచ్ డా.రవి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుందని అన్నారు. ప్రధాన రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ టీమ్ కు తెలిపారు. స్వచ్ హైదరాబాద్ స్వచ్ శేరిలింగంపల్లిగా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మన పరిసర ప్రాంతాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంట్లో చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఆటో వచ్చినప్పుడు ఆటోవారికి అందివాళ్ళని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నర్సింహ గౌడ్, నర్సింహ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యూనిఫామ్ లను పంపిణీ చేసిన ఏయంసి చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల నందు విద్యార్థులకు యూనిఫామ్ లను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుమధిర పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేసిన యూనిఫామ్ టై బెల్టులను మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కె షమీం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క తెలంగాణలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతోటి ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లు ఖర్చుపెట్టి అన్ని వసతులతో ఈ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులందరూ చదువుకునే విధంగా గురుకుల పాఠశాలను నిర్మాణం చేయటం జరుగుతుంది అన్నారు.. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మెదటి సంవత్సరం 58 స్కూళ్లు, రూ.11,600 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40%, కాస్మొటిక్ ఛార్జీలు 200% రాష్ట్ర ప్రభుత్వం పెంచడం జరిగింది. పేద విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో విద్య, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ హబ్‌లుగా అభివృద్ధి చేయటం గ్రామీణ యువతకు గ్రీన్ స్కిల్స్ శిక్షణ ఇవన్నీ తెలంగాణ ప్రభుత్వ అభివృద్ధి ఆలోచనల్లో భాగం.అన్నారు.విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని మెరుగైన విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేయడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మన నియోజకవర్గంలో ఎరుపాలెం మండలంలో ఇంకో గురుకుల పాఠశాలకు ఏర్పాటు కు ప్రణాళిక సిద్ధం చేశారు. మధిర పట్టణంలోని జూనియర్ కాలేజ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేస్తున్నారని అన్నారు మల్లు భట్టి విక్రమార్క మధిరకు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పాలిటెక్నిక్ కాలేజ్ గురుకుల పాఠశాలలు మధిర నియోజకవర్గం లో ఏర్పాటు చేశారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో గురుకుల పాఠశాల విద్యార్థులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేయించటం కోసం ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ భాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లెద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి తిరువేదుల రమేష్ అధ్యాపక సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.



# జులై 7న గ్రామాలలో ఎమ్మార్పీఎస్‌జెండాలుఎగురవేదం

ఎస్సీ వర్గీకరణ ప్రకారమే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి. అన్ని శాఖల్లో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేయాలి జాతి జెండా పండుగగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షతన ఉద్యమ సన్నాహాక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహా మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, చెదురుపల్లి లింగం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ, కృష్ణ మాదిగ, బక్కని శ్రీనివాస్ మాదిగ, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, బక్కని లోకేష్ మాదిగ, బక్కని సుమన్ మాదిగ, బక్కని ఠాగూర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఎల్బీ స్టేడియం లో జరిగే జై బాబు జై భీమ్ జై సంవిధాన్ సభను విజయవంతం చేయాలని

కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్



రేపు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అధ్యక్షుడు మల్లికార్జున కర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు . ఈ సభకు జమ్మికుంట మండలం నుండి మేధావులు కార్మికులు కర్షకులు దళితులు బీసీలు, పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే నినాదంతో రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్న తరుణంలో రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దళిత బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దళితులకు బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తున్నారు కేంద్రం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది మరియు బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు పోటీ చేసి అభ్యర్థులకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# అధికార పార్టీ నాయకులకు ఒక చట్టంసాధారణప్రజలకుమరోచట్టమా?

మడుపల్లి గోపాల్ రావు.....ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర మండలం తొండల గోపాలం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో రోడ్డు ప్రక్కన నిర్మించిన ఇల్లు తొలగించాలని ఆర్ అండ్ బి అధికారులు ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి మద్దాల ఏబు తండ్రి పద్మారావు పేరుతో ఇంటివారికి నోటీసు ఇచ్చి వెంటనే తొలగించాలని ఆదేశించారు. గ్రామంలో ఇలాంటి నోటీసు రావడం చూసి గ్రామస్తులంతా ఆశ్చర్యపోయారు. గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్ష సాధింపు కోసం ఇలాంటి నోటీసులు పంపించారు అని గ్రామస్తులంతా ఇలాంటి వేధింపులను ఖండించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు మధిర ఎండిఓ కార్యాలయం మరియు ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ ఆందోళన ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కొందరు అధికార పార్టీ నాయకులు గౌరవ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరు ఉపయోగించి ఇలాంటి పనులు చేస్తున్నారని దీనిని బట్టి విక్రమార్క గారు సమర్థిస్తున్నారని మేము భావించడం లేదని అధికారులు కూడా ఇలాంటి విషయాలను ఆలోచించి పని చేయాలి తప్ప ప్రజల మధ్య రాజకీయ ద్వేషాలు పెంచే విధంగా పనిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి గ్రామములో ఆర్ అండ్ బి స్థలం గ్రామపంచాయతీ స్థలం ఆక్రమణకు గురైతే తప్పకుండా వెలికి తీయాలని ఆ విషయంలో అన్ని రాజకీయ పార్టీల పట్ల అధికారులు సమాన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ గ్రామపంచాయతీ పరిధిలో ఏ ఒక్కరికి నోటీసులు ఇవ్వకుండా కేవలం సిపిఎం పార్టీ కార్యకర్త అయిన మద్దాల ఏబు కు మాత్రమే నోటీసు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు? ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నట్లు ఆక్రమణకు గురైన స్థలానికి ఆర్ అండ్ బి అధికారులు మార్కింగ్ పెట్టి అందరికీ నోటీసులు ఇవ్వాలని సిపిఎం పార్టీ కూడా డిమాండ్ చేస్తుందని తెలియజేశారు. గ్రామంలో అన్యాక్రాంతమైన దళితుల ఇళ్ల స్థలాలు సర్వేనెంబర్ 17 నందు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని ఆ స్థలాలను ఇంటి స్థలం లేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య పార్టీ డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పార్టీ నాయకులు నాయుడు శ్రీరాములు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్
ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ జూలై 3



జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో సామాజికఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ పి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి జిల్లాకలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాలి ముందస్తు వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రంగా.ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ ,ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని బోర్నపల్లి మరియు ఇటిక్యాల గ్రామాలలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. 20 లక్షలతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ లను పనులు వేగవతంగా పూర్తి చేయాలి.నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇటిక్యాల గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి. వేగమాంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఈ పి ఆర్ ఓ లక్ష్మణరావు రాయికల్ ఎమ్మార్వో, నాగార్జున.ఎంపీడీవో చిరంజీవి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 03 (ప్రజాగొంతుక) :



చెరువులు మురుగు నీటితో కలుషితం కాకుండా పరిరక్షిస్తామని శుద్ధ జలాలతో ఉండేలా చర్యలు చేపడతామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ప్రత్యేక ఛానళ్ల ద్వారా మురుగు నీటిని దారి మళ్లిస్తామన్నారు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి చెరువు, చాకలి చెరువులను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గురువారం పరిశీలించారు. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు, చాకలి చెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేక డైవర్షన్ ఛానల్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ రాగం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ నళిని, ఏఈ శశాంక్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీకాంత్ దేవులపల్లి, గఫర్, వెంకట చారీ, శివయ్య, సత్యనారాయణ, నర్సింహా, కృష్ణ, ఖాదర్, షైబాజ్, సాయి, ఆనంద్, ముజ్జు, మహిళలు స్వరూప, దీప, వీణ, రాణి, స్వరూప, వాక్షయిని స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 04 జులై 2025



# మొహర్రం పీర్ల పండుగ కు వసతులు కల్పించాలి

వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ సమీర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామంలో అబ్దుల్ సమీర్ మాట్లాడుతూ... ఈనెల 5 6 తేదీలలో పీర్ల పండగ సందర్భంగా పరిసరాలు శుభ్రం చేయించాలని మహేశ్వరం మండల అభివృద్ధి అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,మొహర్రం ఉత్సవ కమిటీ మహేశ్వరం మండల అధ్యక్షులు మహమ్మద్ జలాలుద్దీన్,. కమిటీ సభ్యులు. మహమ్మద్ హబీబ్దిన్,మహమ్మద్ అలీ,మొహమ్మద్ ఆబిద్,మహమ్మద్ అర్బాస్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఉన్మత్త వారాహి పూజలు

ప్రజా గొంతుక న్యూస్, (జులై 03)సూర్యాపేట:



ఆషాడమాసంలో విశేషమైన శ్రీవారాహి నవరాత్రి ఉత్సవములలో బాగంగా శ్రీ సంతోషి మాత దేవాలయం గురువారం 8 వ రోజు ఉన్మత్త వారాహి దేవి గా అమ్మవారు పూజలు అందుకున్నది. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో విశేషంగా ప్రత్యేకము గా ఎరుపు పుష్పాలతో అర్చనలు నిర్వహించారు. ఉన్మత్త వారాహి దేవి అమ్మవారి విశిష్టత భక్తులకు తెలియజేశారు. పూజల అనంతరం మహిళలు హారతులు ఇస్తూ అమ్మవారికి కీర్తిస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ , కమిటీ సభ్యులు బజ్జూరి శ్రీనివాస్ ,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ క్లర్క్ దులుసోజు జలంధర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 3,

ఖైరతాబాద్ లో ఉన్న జలమండలి కార్యాలయంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కార్యాలయంలో అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం డివిజన్లో ఉన్న డ్రైనేజీ సమస్యల గురించి వివరించి,ఇంకా మిగిలి ఉన్న డ్రైనేజీ లైన్ ల గురించి వినతపత్రం ఇచ్చిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .మొన్ననే కొన్ని డ్రైనేజీ లైన్ కొరకు నిధులు మంజూరు చేసినందుకు ఎంతగానో కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ .త్వరలోనే డివిజన్ లో ఉన్న పలు ప్రధానసమస్యలు అన్ని పరిష్కారం అయ్యి పనులు ప్రారంభం అవుతాయి అని కార్పొరేటర్ గారు తెలిపారు.



# స్మశాన వాటికల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 03 (ప్రజాగొంతుక) :

శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటిక ను అభివృద్ధి చేయాలని గురువారం కొండాపూర్ డివిజన్ మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ కాలనీ వాసులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో ఎమ్మెల్యే గాంధీకి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం కాలనీ వాసులు కాలనీలలోని స్మశాన వాటికను అభివృద్ధి స్మశాన వాటిక కి ప్రహరి గోడ, అత్యాధునిక సదుపాయాలతో రూపొందించడమే కాకుండా పర్యావరణ సమతుల్యాన్ని కాపాడే మొక్కలతో సుందరీకరణ చేయాలనీ ఎమ్మెల్యే ను కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ స్మశాన వాటికలలో అభివృద్ధి పనులను చేపట్టి, మెరుగైన వసతులను కల్పించి, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోనికి తీసుకోనివస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటిక ప్రెసిడెంట్ శ్రీనివాస్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, జనరల్ సెక్రెటరీ సంతోష్, ట్రెజరర్ రాజు, రమేష్ పటేల్, వెంకటేశ్వర రావు, కట్ట శ్రీనివాస్, యాదగిరి, దామోదర్, మహేందర్, ప్రభాకర్ , శివ, రాజేష్, రమేష్ ,సతీష్, బాలు, వీరభద్ర రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పోషమ్మ గుడి నిర్మాణానికి రాజేందర్ రెడ్డి విరాళం

లక్ష నూట పదహారు రూపాయలు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నేత గ్రామ ఆత్మవిశ్వాసానికి ఆలయాలు బలం అని వ్యాఖ్య

షాద్ నగర్. జులై 03(ప్రజా గొంతుక)



రంగా రెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో నిర్మాణం కొనసాగుతున్న పోషమ్మ తల్లి ఆలయానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండేల రాజేందర్ రెడ్డి లక్ష నూట పదహారు రూపాయలు (1,00,116) విరాళంగా అందజేశాడు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఆదివారం గ్రామానికి వచ్చిన ఆయన ఆలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, దేవస్థాన కమిటీకి చెక్కు అందజేశాడు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పోషమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ శాంతి, ఐక్యత కలగాలి. ఆలయాలు గ్రామ ఆత్మవిశ్వాసానికి కేంద్రబిందువులుగా నిలుస్తాయి. ఈ ఆలయం నూతనంగా, అందంగా తయారవ్వాలని కోరుకుంటున్నాను. నా వంతుగా ఈ సహాయాన్ని అందిస్తున్నాను. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి సహకరించాలి" అని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నరసింహారెడ్డి, నాగిళ్ల చిన్న రామస్వామి, ఎన్. కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. సురేందర్, జి. రాములు, ఎన్. వినయ్, ఎన్. ఇస్తారి తదితరులు పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ"అలయ నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచి విరాళాల కోసం ఎదురుచూస్తున్నాం. ఈ సమయంలో బండేల రాజేందర్ రెడ్డి చేసిన విరాళం మాకు కొత్త ఊపును ఇచ్చింది. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి తల్లి ప్రతిష్ఠ ఘనంగా నిర్వహిస్తాం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



# రాజనగర్ తండాలో చిరంజీవికిఘన సన్మానం

ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్ రాయికల్ జూలై 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన గూగులావత్ చిరంజీవి నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాయికల్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండలంలోని రాజనగర్ తండాలో పలువురు గ్రామ ప్రజలు పెద్దమనుషులు అందరి సమక్షంలో సాలువతో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా చిరంజీవి గారు మాట్లాడుతూ బంజర జాతి ఐక్యత కోసం హక్కుల కోసం నిరంతరం పాటు పడతానని మాట్లాడడం జరిగింది ఇటి కార్యక్రమంలోగూగులవత్ మంగ్య నాయక్ గూగులవత్ శివ నాయక్ సభావత్ హిరామన్ నాయక్ సభావాత్ శీను నాయక్ గుగులావత్ గంగాధర్ నాయక్ గుగులావత్ రవి నాయక్ సభావత్ రాజన్న నాయక్ మాజీ సర్పంచ్ రాజన్న నాయక్ సభావత్ చందు నాయక్ మూడ రాజేందర్ గూగులవత్ రాజేష్ నాయక్ గుగులావత్ గంగారం నాయక్ గూగులవత్ మోతిలాల్ నాయక్ గుగులావత్ జవహర్లాల్ నాయక్ గుగులావత్ రెడ్డి నాయక్ బాణావత్ తిరుపతి నాయక్ మూఢ నందు నాయక్ బాణావత్ సరిత గుగులావత్ ప్రమీల సభావట్ లక్ష్మి సభావాట్ పుట్టి గూగులవత్ భూమక్క మూడ కళావతి సునీత షీలా తదితర తండావాసులు పాల్గొన్నారు

# మహేశ్వరంలో మలబార్ గ్రూప్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)




తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి ఆయా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభదాయకంగా ఉండేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. మహేశ్వరం జనరల్ పార్క్లో మలబార్ గ్రూపు స్థాపించిన జెమ్స్ అండ్ జ్యువెల్లరీ యూనిట్‌ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం, రంగాల వారిగా పరిశ్రమలు రాణించడానికి సహకరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణలో గత ప్రభుత్వాల నుంచే సానుకూల విధానాలు అమలులో ఉన్నాయని, వాటిని మరింత మెరుగైన విధానంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. “తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఒక వ్యాపార నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందించబోతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అధునాతన నగరాన్ని నిర్మించబోతున్నాం.ప్రపంచ దేశాలతో పోటీ పడే నైపుణ్యం ఇక్కడి యువతలో ఉంది. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడగలదు. అందుకే ముంబయ్, బెంగుళూరు చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచ అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా నిర్దేశించాం.రాబోవు వందేళ్ల వరకు రాష్ట్రానికి ఏమవసరమో భవిష్యత్ ప్రణాళికలతో రూపొందిస్తున్న తెంగాణ రైజింగ్ 2047 (తెలంగాణ రైసింగ్ 2047) విజన్ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. అధునాతన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై సింగపూర్, ఇతర దేశాల కన్సల్టెంట్లు నిరంతరం పని చేస్తున్నారు.ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణ దేశంలోనే లెజెండ్‌గా నిలిచింది. దేశంలో 35 శాతం బల్క్ డ్రగ్ హైదరాబాద్ నుంచే ఉత్పత్తి అవుతోంది. ఇలాంటి ప్రాంతం నుంచి మలబార్ బంగారం యూనిట్ ప్రారంభించడంతో ఇక బంగారంలోనూ తెలంగాణ ప్రసిద్ధి చెందుతుంది. బంగారం వ్యాపారం మంచి పేరున్న మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోషకర పరిణామం. సరైన ప్రాంతంలో, సరైన రాష్ట్రంలో మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను ప్రారంభించింది..” అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ గారు, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్ , వైస్ చైర్మన్ అబ్దుల్ సలాం తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో మలబార్ గ్రూప్ తయారీ యూనిట్
## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

మలబార్ గోల్డ్ కంపెనీ ఓపెనింగ్ పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. ప్రముఖ గోల్డ్ కంపెనీ తమ బంగారు ఉత్పత్తులకు నిలయంగా మారే విధంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.మహేశ్వరం మండలం కేసీ తండా గ్రామంలో మలబార్ గోల్డ్ కంపెనీ కార్యకలాపాల యూనిట్ ప్రారంభించారు.ఇప్పటికే కేఎల్ఆర్ ఆధ్వర్యంలో స్కిల్ యూనివర్సిటీ పనులు సహా ఫ్యూచర్ సిటి పనులు, మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు.

# ఓటర్లకు సంబంధించిన ఖచ్చితమైన
## సమాచారం సేకరించాలి

పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య ప్రజా గొంతుక ప్రతినిధి కాల్వశ్రీరాంపూర్(మెడిద రవీందర్ రెడ్డి)



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బిఎల్వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బిఎల్వోలకు కేటాయించిన ఏరియాలో ఇంటింటి సర్వే నిర్వహించి, కొత్త ఓటర్లను నమోదు చేయాలన్నారు. మరణించిన వారి వివరాలను తొలగించాలని, అవసరమైన సవరణలు చేసి, కచ్చితత్వంతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఆయన కోరారు. అనంతరం తాహసిల్దార్ పుల్లూరు జగదీశ్వరరావు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు బిఎల్వోలు పనిచేయాలని, పారదర్శకంగా ఓటర్ల నమోదును చేపట్టాలన్నారు. ఇందులో ఈర్ల సమ్మయ్య మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరించారు. బిఎల్వోల విధులు, బాధ్యతలు, ఫారం 6, 6ఎ, 7, 8 లతో పాటు ఇతర పలు అంశాలపై మాస్టర్ ట్రైనర్ ఈర్ల సమ్మయ్య బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. బిఎల్వోల చేత రోల్ ప్లే చేయించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వరరావు, మాస్టర్ ట్రైనర్ ఈర్ల సమ్మయ్య, నాయక్ తహసిల్దార్ జి.శంకర్, రెవెన్యూ అధికారులు వజాహత్ అలీ, నిహారిక, అన్వర్, టి.రాజయ్య, బి. వెంకటేష్, ఎండి అజీముద్దీన్, మండలంలోని బిఎల్వోలు, పలువురు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

హరే రామ హరే కృష్ణ నామస్మరణతో మార్మోగిన పట్టణ వీధులు
ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్ జూలై 3





జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో రాధా గోవర్ధనధారి మందిరం చౌలమద్ది ఇస్కాన్ టెంపుల్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో గురువారం రోజు శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం అంగరంగ వైభవంగా హరే రామ హరే కృష్ణ నామ స్మరణతో పట్టణ వీధులగుండా జరిగింది ఈ రథయాత్ర లో నరహరి ప్రభు నాగేంద్ర బలదేవ్ దాస్,ప్రేమానంద్ గోవింద్ దాస్,సూరనాథ శ్రీనివాస్ దాస్, రాం సేవక్ లక్ష్మణ్ దాస్, అశోక్ అభయ్ దాస్,రాంనాథ్ అచ్యుత్ దాస్ (వాసం రమేష్) పాల్గొన్నారు బ్రహ్మాండ పురాణం ప్రకారం జగన్నాథ రథయాత్ర లో పాల్గొన్న వారి జన్మ జన్మల పాపాలు పోతాయని వివరించారు.రథయాత్ర అనంతరం మార్కండేయ దేవాలయం ఫంక్షన్ హాల్లో వచ్చిన భక్తులందరికీ మహా హారతి, ప్రసాద వితరణ చేయడం జరిగింది అని నిర్వాహకులు తెలిపారు.

# ఏ కేఫౌండేషన్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూలై:03



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరిసాగర్ మండల హెడ్ క్వార్టర్స్ లోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ఏ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు “బంగారు భవిష్యత్తు బాటలో....తప్పటడుగులు వద్దు..!” అనే వ్యక్తిత్వ వికాసలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గెస్ట్ స్పీకర్ విద్యాదాన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్, రియల్ పేజ్ కంపెనీ డైరెక్టర్ ఈదర ప్రసన్న విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలే మన దేశపు భవిష్యత్తు అని వారు ఎప్పుడు కూడ తమని తక్కువ అంచనా వేసుకోకూడదని ఆత్మవిశ్వాసం తో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రూప్ యాక్టివిటీస్ నిర్వహించి విద్యార్థులలో ఉత్తేజాన్ని నింపారు.ఈ సందర్భంగా ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది విద్యార్థులకు పోక్సో చట్టం 2012 గురించి అవగాహనా కల్పించారు అదే విధంగా విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి ప్రేరణలు లోను కాకుండా లక్ష్య సాధన దిశగా ప్రతి అడుగు వేయాలని దృఢ సంకల్పం తో అద్భుతాలు సాధించి కన్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పుట్టిన ఊరు కి మంచి పేరు తేవాలని వారి లక్ష్య సాధనలో ఏ కే ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులకి విజేతల జీవిత విశేషాలు తెలియజేసి వారి లో నూతన ఉత్తేజాని నింపారు, విద్యార్థులకు బహుతులు ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ కవిత,ఉపాధ్యాయులు హిమ బిందు, కృష్ణవేణి,పుష్పలత,విమల,బ్యూలా, శిరీష,విజయ్, ఏ కే ఫౌండేషన్ సభ్యులు మన్నెం కోటి, శేఖర్ గౌడ్, మోకారాల అనిల్, బొమ్మిశెట్టి రామలింగయ్య, గంగుల మహేష్, కరాకుట్ల వరుణ్, బత్తుల సుమంత్, రవి తదితరులు పాల్గొన్నారు



# చిన్నారులలో ఆత్మవిశ్వాసానికి బలాన్నిచ్చిన టై--బెల్టులు

చిన్న చిలకమర్రి పాఠశాలలో దాతల ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ
షాద్‌నగర్, జూలై 3 (ప్రజా గొంతుక):

ఫరూక్‌నగర్ మండలంలోని చిన్న చిలకమర్రి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ చేశారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంచేందుకు, సమానత్వ భావన కలిగేందుకు దాతలు పల్లె నరసింహారెడ్డి, తెలుగు యాదయ్యలు ముందుకొచ్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య మాట్లాడుతూ “పిల్లలు పూర్తి యూనిఫామ్‌లో ఉంటే చదువుపై ఆసక్తి పెరిగి, ప్రవర్తనలో మార్పు వస్తుంది. టై, బెల్ట్, బూట్లు వంటి చిన్న అంశాలు వారిలో గొప్ప మార్పుకు దారితీస్తాయి” అని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి ఇటువంటి మానవతా సహకారాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగిళ్ల జగదీశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజల సహకారం పాఠశాల వెలుగుల వైపు అడుగులు వేయేందుకు దోహదం చేస్తుందని అన్నారు.



# పట్టిసీమ ఎత్తిపోతల పథకం మోటార్లు ఆన్ చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా గొంతుక న్యూస్ పోలవరంపట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి మోటార్ లు ఆన్ చేసి మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నీటిని విడుదల చేశారు.అనంతరం పట్టిసీమ డెలివరీ పాయింట్ వద్ద గోదావరికి జలహారతి ఇచ్చారు.గోదావరి వరదలు వచ్చిన నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జిల్లాలను కృష్ణ డెల్టాకు శాస్త్రి యుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను కృష్ణ డెల్టాకు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు ని పోలవరం ఎమ్మెల్యే దుశ్యాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# భరోసా కేంద్రం షీ టీంఆధ్వర్యంలో బాలికలపై ఆగిత్యలపై అవగాహన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్వెల్దుర్తి మెదక్ జిల్లా. 03 07. 2025శ్రీమతి రాయరావు సరస్వతిమెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తి. వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భరోసా కేంద్రం మరియు షీ టీం ఆధ్వర్యంలో పిల్లలకి బాలింతలకు మరియు మహిళలపై జరిగే లైంగిక వేధింపులు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఫోక్సో యాక్ట్ మైనర్ బాలికల వివాహంవల్ల కలిగే నష్టాల గురించి పిల్లలకు ఆపద కలిగినప్పుడు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ గురించి వివరించడం జరిగింది మరియు ఆపదకు గురైన విద్యార్థులకు భరోసా కేంద్రంలో అందించే సేవలు గురించి బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు ఎవరైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్స్ 100, 1098 కి సంప్రదించవచ్చునని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు అధ్యక్షత వహించడం జరిగింది వెల్దుర్తి పట్టణ ఏఎస్ఐ సాదత్ మియా, షీ టీం గంగామణి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ సౌమ్య, శ్రీలత, లావణ్య కళాశాల లెక్చరర్స్ నర్సింలు , మదన్ మోహన్, స్వామి, మహేష్ ,నాందేవ్, ప్రణవ్, రసజ్ఞ, శ్రీనివాస్, సునీల్, మాలతీదేవి, రేణుకా దేవి, అక్బర్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారులి

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 04 జులై 2025

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దందాపై స్పందించని ఎంఈఓ



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి , ఫీజుల దోపిడీ కొనసాగిస్తున్న , అనుమతి లేకుండా పుస్తకాలు అమ్ముతున్న స్థానిక ఎంఈఓ ఏమాత్రం పట్టించుకోవడంలేదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు . 3 -7- 2025 రోజున ప్రైవేట్ పాఠశాలల ఆర్థిక దోపిడిని అరికట్టాలని కోరుతూ నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవో కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూనర్సంపేట పట్టణంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ , ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ఇక్కడ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎంఈఓ కు అనేక మార్లు ఈ దోపిడి పై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు .తక్షణమే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ,ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల తో కుమ్మక్కైన నర్సంపేట ఎంఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు . లేని పక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లపల్లి రాకేష్ పాల్గొన్నారు .



## మాజీ ఎంఎల్ఏ పెద్దిసహకారంతోనే గురిజాల పెద్దం చెర్వు వద్ద హై లెవల్ బిర్జి మంజూరు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట గతంలో గురిజాల %శ% రోడ్డు నుండీ కోణాపురం వరకు డభుల్ రోడ్డు మంజూరు ఇప్పించిన సుదర్శన్ రెడ్డి డభుల్ రోడ్డు పనులలో పెద్ద%శీ%చేర్వు వద్ద లో లెవల్ బ్రిడ్జి గతంలో మంజూరు లో లెవల్ బిర్జీ స్థానంలో హై లెవల్ బిర్జి మంజురు ఇప్పించిన మాజీ ఎంఎల్ఏ పెద్ది గత ప్రభుత్వంలో అనుమతులు అన్నీ ఇప్పించి టెండర్ పిలవడం జరిగింది పనులు తొందరగా పూర్తీ చేయాలిగురిజాల గ్రామం మీద అభిమానం తో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గత ప్రభుత్వ లో గురిజాల ఎక్స్ రోడ్డు నుండి కొనాపురం వరకు డభుల్ రోడ్డు మంజూరు ఇప్పించారు.అట్టి పనులలో పెద్ద%శీ% చేర్వు వద్ద మరియు గుండ్ల మాటు (కాటమయ్య) గుడి వద్ద లో లెవల్ బ్రిడ్జి మంజూరు అయ్యింది.పెద్ద%శీ% చేరవు వద్ద లో లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేస్తే మళ్ళీ రాక పోకలకు ఇబ్బంది అవుతుంది అని గ్రామస్తులు చెప్పిన విజ్ఞప్తి మేరకు లో లెవల్ స్థానంలో హైలెవల్ బ్రిడ్జి మంజూరు ఇప్పించి టెండర్ పిలిపించారు.బ్రిడ్జి పనుల కోసం కృషి చేసి నిధులు మంజూరు ఇప్పించిన మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి గ్రామ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం.పనులు తోందరగా పూర్తి చేయాలని కోరుతున్నాం.




## ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిటిజెన్ ఫంక్షన్ లో నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు నర్సంపేట మండలం ముత్యాలమ్మ తండా, చంద్రాయపల్లి, గురజాల గ్రామాల నుంచి పలు కుటుంబాలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ సమక్షంలో చేరికఈ సందర్భంగా మాట్లాడుతూనేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో బ్రిడ్జిలు, చెక్ డ్యాంలు ,బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నా గెలిచినా ఎమ్మెల్యే...నేను తెచ్చిన %+ూ% లు దొంగ జీవోలు అన్న ఎమ్మెల్యే నేడు అదే నిధులతో రోడ్లు వేసి ప్రారంభోత్సవాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి..రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారని హడావుడిగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు...ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లుశిలాఫలకాలు, జీవోలు,ఏజెన్సీ పేరు లేకుండానే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయాల్సిన అవసరం ఏముందో చెప్పాలి...అభివృద్ధి అంటే లాభం వచ్చే రోడ్ల పనులు మాత్రమే చేయడం కాదు అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు ఇతర పనులను కూడా పూర్తి చేయాలి. తండాలకు గ్రామపంచాయతీలకు నేను తీసుకువచ్చిన రోడ్లను రద్దు చేసిన ఎమ్మెల్యే వాటి పనులను వెంటనే ప్రారంభించాలి..నేను తీసుకువచ్చిన స్పెషల్ ఎస్డిఎఫ్ నిధుల తో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకం, మహిళా సంఘ భవనాలు, కమ్యూనిటీ హాల్స్ ,గ్రామపంచాయతీ భవనాలు ,సెంట్రల్ లైటింగ్,మాజిద్,చర్చి,దేవాలయాల పనులను కూడా పూర్తి చేయాలి .కక్షపూరితంగా మెజార్ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలిగ్రామాలలో మహిళలు,వృద్ధులు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారు...ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు శ్రీ నారపరాజు రామచందర్ రావు ని హైదరాబాదులో వారి స్వగృహం యందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.అనంతరం రామచందర్ రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి వరంగల్ జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రజ సమస్యల పై నిరంతరం కృషి చేయాలని సూచించారు.



## పలు రోడ్లకు,వంతెనలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన

### బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు తీరనున్న ప్రయాణ ఇబ్బంద ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి మండలాలలో పలు రోడ్లకు,వంతెనలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనగా నిర్మించనున్న రోడ్లు,వంతెనలతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని,వీలైనంత త్వరగా పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారుమహేశ్వరం నుండి కోనాపురం రోడ్డుపై గురిజాల వద్ద 3 కోట్ల 20 లక్షలతో వ్యయంతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన మరియు గురిజాల నుండి కోనాపురం వరకు రూ.3 కోట్ల 10 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి అడ్డబాట తండా వరకు రూ.1 కోటి రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.రోడ్డు నుండి చింతగడ్డ తండా వరకు రూ.60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.ఇటికాలపల్లి ఎన్ హెచ్ 365 రోడ్డు నుండి మేడిపల్లి వరకు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. రుద్రగూడెం నుండి గుండ్లపహాడ్ వయా గాంధీ నగర్ వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు







## భరోసా షీ టీమ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన భరోసా షీ టీం బృందం

ప్రజా గొంతుక న్యూస్ 03. 07. 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో భరోసా షీ టీమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన భరోసాషీ టీం బృందం. ఇబ్బందుల్లో ఉన్న మహిళలు బాలికలకు స్థిరమైననమ్మకమైన పద్ధతుల ద్వారా సహాయం అందించుట అని, సాంకేతిక ఇంటిగ్రేషన్ ఉపయోగించి అవగాహన కల్పించుటని, షీ టీమ్స్ హాట్ స్పాట్ లకు మఫ్టీ లో వెళ్లి ఫోటో లేదా వీడియో ద్వారా చిత్రకరించి ఆకతాయిలను అరెస్టు చేయడం జరుగుతుందని షీ టీం సభ్యురాలు గంగమణి తెలియజేశారు. హింస లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు ఎటువంటి వాటి బారిన ఇబ్బందులకు గురికాకుండా చూడడమే భరోసా సంస్థ ముఖ్య లక్షణం అని భరోసా టీ మెంబర్స్ సౌమ్య, శ్రీలత, లావణ్య తెలియజేశారు. ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లో మెసేజ్ ను ఓపెన్ చేయకూడదని, చెడు స్నేహం వల్ల చెడిపోతున్నారని తల్లిదండ్రులకు తెలియకుండా ఫోన్ మాట్లాడకూడదని మండల విద్యాధికారి అరికల యాదగిరి తెలియజేశారు. కలుషితమైన పరిసరాల వల్ల కూడా విద్యార్థులు చెడిపోతున్నారని మంచి స్నేహితుల సంబంధం ఏర్పరుచుకోవాలని ఆయన తెలియజేశారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థినిలు పాఠశాలకు వచ్చే సమయంలో మార్గ మధ్యలో ఎవరైనా ఆకతాయి చేష్టలు చేస్తూ విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేసిన తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, చార్లెస్, రాము,నర్సింహా రెడ్డి, అర్చన, వెంకట్ రెడ్డి, జయసుధ,శైలజ పద్మజ,నవనీత, అమూల్య, రాధిక, వాణిశ్రీ, మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### విద్యార్థులకు విద్య తో పాటు నాయకత్వ లక్షణాలు ముఖ్యం




ప్రజా గొంతుక/జనగామ జిల్లా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పాఠశాల స్థాయి నుంచే అలవరచుకోవాలని నారాయణ విద్యాసంస్థల వరంగల్ డీజీఎం రిజ్వాన అన్నారు. గురువారం జనగామ నారాయణ పాఠశాలలో 'క్యాబినెట్ ఇన్ స్టలేషన్ ' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా సబ్ జైలర్ పి కృష్ణ కాంత్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత లు పాఠశాల స్థాయి నుంచి నేర్చుకోవాలన్నారు . పాఠశాల ప్రిన్సిపాల్ పుర్వనా గారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల మార్చ్ ఫాస్ట్, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి , హై స్కూల్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ , అకాడమిక్ డీన్ విక్రమ్ , ఏవో చారి , అన్వర్ , ఇమ్రాన్ , వైస్ ప్రిన్సిపల్ రేణుక , ఈ కిడ్స్ ఇంచార్జ్ శ్రీలేఖ గారు, మరియు ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ ఇండ్లు...

### గోపాల్ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట

#### గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ఆధ్వర్యంలో గోపాల్ నగర్ లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అది జనగామ టిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తోనే సాధ్యమైందని అన్నారు. జనగామ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టాలను తీర్చే నాయకుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. గోపాల్ నగర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తెలియజేశారు. ఇంకా కొంతమందికి ఇల్లు రాలేదని ఎవరు బాధపడద్దని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతి పథకం నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అనేక పథకాలు పార్టీ చెప్పిన విధంగా అమలు చేసిందని ఇంకా రానున్న రోజుల్లో అనేక పథకాలు పేద ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సారధ్యంలో అమలు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పస్తం పోశయ్య, గంగర బోయిన మహేందర్, సోలా బాలరాజు, చింతల కర్ణాకర్, గంగారబోయిన ఐలయ్య, నీలనవీన్ ,నాగభూషణం, సిరిపాటి రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు నిలయం కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంట వెలుగులు నింపడమే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా జనగామలో డిసిసి అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాపరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవారికి ఆనాడు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని నేడు సీఎం రేవంత్ రెడ్డి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ద్వారా జనగామ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇండ్లు మంజూరు అయ్యాయని వారికి ఈరోజు మంజూరైన పత్రాలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. సంక్షేమ పథకాలకు నిలయం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. తమ్మడపల్లి గ్రామస్తులకు ఇందిరమ్మ ఇండ్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి,కొడవటూరు డైరెక్టర్ కాశిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సానిక రాజు, మ్యాకల రమేష్ ,గోలకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబంలో వెలుగులు

## పేద ప్రజల్లో గుండెల్లో ఆనందం నిండిన వేళ

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ







ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల ను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సారథ్యంలో బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర యువ నాయకుడు కొమ్మురి ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవారికి న్యాయం జరుగుతోంది. ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పట్టాలు వారిచూస్తున్న పెదలకు ఈ పట్టాలు వారి కలలను సాకారం చేస్తున్నాయి. తలదాచుకునే చోటు కలిగిన ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంతో బతికే అవకాశం పొందుతుంది, అని పేర్కొన్నారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం పట్టా కాదు, పేదల భవిష్యత్తుకి బలమైన పునాది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తలదాచుకునే ఇంటి కోసం ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇల్లు అందిస్తోంది అని వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా సందీప్,జంగిటి విద్యనాథ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, బాలకిషన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కూరాకుల రవి,కర్రె నరేష్, కొండా హరికృష్ణ, నీల రమేష్, జంగిటి సిద్ధులు, మోహన్,అఖిల్ మాల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకుడి జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పోచంపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, మండల యువ నాయకులు జిల్లా సందీప్, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మట్టి బాల్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, సీనియర్ నాయకులు బాలకిషన్, మసూద్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు చెరుకు శ్రీనివాస్,కొడవటూరు దేవస్థాన డైరెక్టర్ మొద్దు భాస్కర్,మండల కాంగ్రెస్ యువజన నాయకులు అఖిల్ మాల, చెవుల రాజేష్, బోయిని కొండస్వామి, యాట మహేందర్, మోహన్ గౌడ్ గంగరబోయిన మహేందర్, కంఠం కర్ణాకర్, మోహన్ రెడ్డి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.





